35 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

చిక్కడపల్లి, జనవరి1(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో డిసెంబర్ 31 రాత్రి డ్రంకెన్‌డ్రైవ్(డీడీ) కేసులు నమోదయినట్లు సీఐ ఎం.వీరేశం తెలిపారు. రాత్రి 10 నుంచి తెల్లవారుఝామున 3 గంటల వరకు చిక్కడపల్లి మెట్రోస్టేషన్, ఆర్టీసీక్రాస్‌రోడ్, ట్యాంక్‌బండ్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో 35 కేసులు నమోదయ్యాయని ఆయన వివరించారు. మద్యం సేవించి ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు.

కాచిగూడ పరిధిలో..

బర్కత్‌పుర: న్యూ ఇయర్‌సందర్భంగా కాచిగూడ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 30 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.


కాచిగూడలో అయోధ్య అక్షింతలను ఊరేగిస్తున్న నందకిషోర్ యాదవ్

కాచిగూడలో అయోధ్య అక్షింతల ఊరేగింపు

బర్కత్‌పుర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్‌లో అయోధ్య అక్షింతల ఊరేగింపు సోమవారం ఘనంగా నిర్వహించారు. చెప్పల్‌బజార్‌లోని హనుమాన్ ఆలయం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం శ్రీరామ పూజిత అక్షింతల కళశాలను శ్రీరామ జన్మభూమి దీక్ష క్షేత్రసభ్యులు ఊరేగింపు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందకిషోర్ యాదవ్, అయోధ్య అక్షింతలఊరేగింపులో పాల్గొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు శివశంకర్, యశ్వంత్, తిలక్‌రాజ్, దిలీప్, సతీష్, ముత్యాల నర్సింహారాజు పాల్గొన్నారు.



కరాటే బెల్టుల ప్రదాన కార్యక్రమంలో నిరంజన్‌రావు

కరాటేలో అందరూ శిక్షణ పొందాలి

బర్కత్‌పుర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటేలో శిక్షణ పొందాలని ఉప లోకాయుక్త నిరంజన్‌రావు పిలుపునిచ్చారు. ఆత్మరక్షణతోపాటు శారీరక వ్యాయామం లభిస్తుందని ఆయన అన్నారు. సోమవారం బర్కత్‌పురలోని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 9 మంది కరాటే విద్యార్థులక బ్లాక్‌బెల్టులను ప్రదానం చేశారు. ప్రొఫెసర్ ముత్యం రెడ్డి, సీనియర్ అడ్వకేట్ అశోక్‌కుమార్, వివేక్ హాస్పటల్ ఎండి డాక్టర్ కృష్ణారెడ్డి, ఓయూ ప్రొఫెసర్ ఉమామహేశ్వర్, జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, సీనియర్ మాస్టర్‌లు నర్సింగ్‌రావు, కరీం, తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్: సంస్థ గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ సోమవారం సంస్థ కార్యాలయంలో జరిగింది. వీటిని ఆ సంస్థ సంస్థ సీఎండీ సయ్యద్ ఇమామ్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎం.నర్సయ్య, డైరెక్టర్లు జావేద్, శ్రీధర్, రాజు, రమణమూర్తి, వీరారెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.

ఇందిరాపార్కులో ప్రపంచ కుటుంబ దినోత్సవం

కవాడిగూడ, జనవరి1 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరూ సమానమేనని ప్రొగ్రెసివ్ సైకిలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ హిప్నో పద్మకమలాకర్ అన్నారు. సోమవారం జనవరి 1వ తేది కల్పతరు. ప్రపంచ కుటుంబ దినం సందర్భంగా ఇందిరాపార్కులో యోగా గురువు సరోజినిరామారావు, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బి సరోజినిరామారావు, డాక్టర్ పి.స్వరూపిని, సైకాలజిస్ట్ జ్యోతిరాజా, ఉషశ్రీ, పూర్ణ, వెంకటేశ్వరరావు, యశోద, ప్రకాష్, జి కృష్ణవేణి, డాక్టర్ గీత తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రైవేట్ సెక్యూరిటీ సేవలు మరువలేనివి

చిక్కడపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రైవేటు, పబ్లిక్ ఆస్తుల సురక్షించడంలో ప్రయివేట్ సెక్యూరిటీల సేవలు మురవలేనివని ఎంపీ డా.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సాయిగ్రూప్స్ 25వ యానివర్శరీ కార్యక్రమం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని సాయిగ్రూప్స్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగాయి. లక్ష్మణ్, గోపాల్‌తో పాటు సాయిగ్రూప్స్ చైర్మన్ డీఎస్‌రెడ్డి సాయి గ్రూప్స్ కంప్లైంట్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ సెక్యూరిటీ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మురహరిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, టీకేఎం రెడ్డి పాల్గొన్నారు.


పురస్కారాలు బహూకరిస్తున్న అతిథులు

కొంగర జగ్గయ్య అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కొంగర జగ్గయ్య తెలుగుజాతి గర్వించదగ్గ గొప్ప నటుడని ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ భైస దేవదాస్ అన్నారు. మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి త్యాగరాయగానసభలో ప్రముఖ సినీ నటులు డా.కొంగర జగ్గయ్య జయంతి సందర్భంగా జగ్గయ్య స్మారక అవార్డులను సినీనటులు ఆనందచక్రపాణి, మాయకుంట్ల నారాయణరెడ్డిలకు ప్రదానం చేశారు. దేవదాసు మాట్లాడుతూ.. జగ్గయ్య కంచుకంఠం తెలుగుప్రేక్షకులు ఎప్పటికీ మరువరన్నారు. డా.లలితవాణి, రఘుశ్రీ, మౌనశ్రీమల్లిక్, రామచందర్‌రావు పాల్గొన్నారు.


సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ కార్యవర్గం

సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ కార్యవర్గం ఎన్నిక

బర్కత్‌పుర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ మాక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం కాచిగూడలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడిగా వెంకటి, కార్యదర్శిగా పరమేశ్వర్, కోశాధికారిగా వినోద్ ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా సభ్యుడిగా లక్ష్మయ్య విజయం సాధించగా నిజామాబాద్ జిల్లా నుంచి శ్రీకాంత్, వరంగల్ జిల్లా నుంచి వీరేశం సభ్యులుగా ఎన్నికయ్యారు. కెనరా బ్యాంక్ వర్కింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీబీడబ్ల్యూఈయూ) జాతీయ కార్యదర్శి నరేష్‌బాబు, చైర్మన్ రమణ కార్యవర్గ సభ్యులను అభినందించారు.

అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి

నల్లకుంట, జనవరి1 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎ.జ్యోతియాదగిరిగౌడ్ అన్నారు. సోమవారం యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాయికిరణ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు జి.లక్ష్మణ్‌లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఉచితంగా దరఖాస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీలకు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.


దరఖాస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు


సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు


ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ మాల వారియర్స్ (టీఎండబ్ల్యూ) వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్


చంద్రబాబునాయుడును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కట్ట రాములు, సికింద్రాబాద్ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ తదితరులు


న్యూ ఇయర్ సందర్భంగా మాజీమంత్రి కేటీఆర్‌తో అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి తదితరులు

2024 జోష్

● భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు ● ప్రముఖులు, ప్రజాప్రతినిధులను కలిసిన నాయకులు

(ముషీరాబాద్/ అంబర్‌పేట, జోన్‌బృందం) ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో 2024 నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి పూజలు నిర్వహించారు. దీంతో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిక్కడపల్లి, లిబర్టీ, అంబర్‌పేట ఛే నెంబర్ చౌరస్తాలలో వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీతో కొనసాగింది. ముషీరాబాద్, అంబర్‌పేట ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంవత్సరం సందర్భంగా హోటల్స్, థియేటర్లు, స్వీట్ షాపులు సందడిగా కనిపించాయి. సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబాను సన్మానిస్తున్న తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ శాలువాకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.


ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో కేక్ కట్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఎస్‌ఐలు నాగరాజు, మౌనిక, కోటేశ్వరరావు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.


గవర్నర్ డాక్టర్ తమిళిసైని ఎన్వీరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపకులు అధ్యక్షుడు సీహెచ్.రంగయ్య రాజ్‌భవన్‌లో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.


బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గంటా శ్రీనివాస్ తదితరులు


చిలక్కడపల్లి ఆలయం వద్ద భక్తుల రద్దీ

'యువత డ్రగ్స్, నేరాలకు దూరంగా ఉండాలి'

చిక్కడపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): యువత డ్రగ్స్, నేరాలకు దూరంగా ఉండాలని చిక్కడపల్లి అడ్మిన్ ఎస్ఐ నాగరాజు సూచించారు. సోమవారం చిక్కడపల్లి పీపుల్స్‌పార్క్‌లో యువతకు, కాలనీవాసులకు డ్రగ్స్ అవేర్‌నెస్, నేరాలు, సైబర్‌క్రైమ్స్, స్థానిక సమస్యలపై అవగాహన కలిగించారు. ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ.. సైబర్‌క్రైమ్ నేరాలు బాగా పెరిగిపోయాయని వాటిపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రూపుమాపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. స్థానికులు అఖిలేష్, రజనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ శ్రీరామ పూజిత అక్షింతలు

రాంనగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చుక్క జగన్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్‌లోని మల్లికార్జున్‌నగర్‌లోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రామభక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

'ప్రైవేట్ సెక్యూరిటీ సేవలు మరువలేనివి'

చిక్కడపల్లి : సమాజంలోప్రైవేట్, పబ్లిక్ ఆస్తులను రక్షించడంలో ప్రయివేట్ సెక్యూరిటీల సేవలు మురవలేనివని ఎంపీ డా.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సాయి గ్రూప్స్ యానివర్సిటీ కార్యక్రమం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని సాయిగ్రూప్స్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగాయి. ఈసందర్భంగా లక్ష్మణ్, గోపాల్‌తోపాటు సాయిగ్రూప్స్ చైర్మన్ డిఎస్‌రెడ్డి సాయిగ్రూప్స్ నూతన క్యాలెండర్‌తో పాటు సాయిగ్రూప్స్ కంప్లైంట్‌ను వారు ఆవిష్కరించారు. తెలంగాణ సెక్యూరిటీ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మురహరిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, టీకేఎంరెడ్డి పాల్గొన్నారు.


పూజలో మాజీమంత్రి కృష్ణయాదవ్, శ్రీనివాస్‌రావు

అయ్యప్ప మహాపడిపూజ

ముషీరాబాద్ , జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దేవునితోటలోని భవానిశంకర ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మహాపడిపూజను మాలాధారులు శ్రావణ్ గురుస్వామి, వినోద్ గురుస్వాముల ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, బీఆర్‌ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కుమార్, నర్సింగ్‌రావు, చుక్కానాగేష్ తదితరులు

● **రాంనగర్:** రాంనగర్‌లో రాజు దశరథ్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ కనులపండువగా సాగింది. కార్యక్రమంలో ఎం.నగేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

మతోన్మాద రాజకీయాలను ఓడించాలి

● దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణస్వరూప్ ● ఘనంగా శౌర్య దివస్


అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శనలో వడ్లమూరి కృష్ణస్వరూప్ తదితరులు

కవాడిగూడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మహర్ రెజిమెంట్‌వీరుల పోరాట స్ఫూర్తితో మతోన్మాద, మనువాద, రాజకీయాలను ఓడించాలని దళిత బహుజన పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ దళిత బహుజనులకు పిలుపునిచ్చారు. బీమా కోరెగావ్ మహర్ రెజిమెంట్ శౌర్య దివస్ విజయోత్సవాల సందర్భంగా దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా వడ్లమూరి కృష్ణస్వరూప్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ రాజ్యం కూలిపోయిన తరువాత నిర్మించుకున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ విస్తరణలో దురాక్రమణలు చేసిన ఆర్య జాతీ వారసులు పీషవా వైదిక మత మనువాద వర్గం ఏర్పాటు చేసిన వర్ణ, కుల, హంతక దోపిడీ సామ్రాజ్యంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళిత జాతులకు రక్షణ కల్పించిన రోజు అని ఆయనగుర్తు చేశారు. మహర్ సైనికుల త్యాగాలను స్ఫూర్తిగా అంబేద్కర్ దళిత బహుజన జాతులకు రాజ్యాంగం ద్వారా హక్కులను చట్టబద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వీఎల్ రాజు, డీబీఎస్ గ్రేటర్ అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్‌కుమార్, మహిళా అధ్యక్షుడు బండారి లావణ్య, దళిత బహుజన విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటికాల గణేష్, నాయకులు జయరాజు, కరుణాకర్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో..

తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ నేతృత్వంలో లోయర్‌ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శౌర్య దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీమా కోరెగావ్ యుద్ధంలో వీరమరణం పొందిన మహర్ సైనికులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెరకు రాంచందర్ మాట్లాడుతూ.. పియూషా బ్రాహ్మణులపై మహర్ వీరులు సాధించిన విజయానికి గుర్తుగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రావుల అంజయ్య, మందాల భాస్కర్, టి అనిల్, నేతలు ఎస్ నాను, ఎం ప్రభాకర్, సత్యనారాయణ, భాస్కర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


సెయింట్ జోసఫ్ స్కూల్‌లో విద్యార్థినులు ఏర్పాటు చేసిన ఫుడ్‌ఫెస్టివల్

వైద్య శిబిరం.. ఫుడ్ ఫెస్టివల్

గోల్నాక, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : గోల్నాక డివిజన్ అన్నపూర్ణనగర్‌లో గల సెయింట్ జోసఫ్ స్కూల్‌లో సోమవారం వైద్యశిబిరం, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కంటి, దంత, జనరల్ వైద్య పరీక్షలను నిర్వహించారు. సుమారు 200 మంది వరకు ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలను చేయించుకున్నారు. అలాగే పాఠశాలలో ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు ఇండ్ల వద్ద వివిధ రకాల వంటకాలు చేసి తీసుకొచ్చారు. వైద్యశిబిరం, ఫుడ్‌ఫెస్టివల్‌ను బాగ్‌అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడిపిరెడ్డి ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం పేదలకు ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలందించడానికి వైద్యశిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని పద్మావతి డీపీరెడ్డి అన్నారు. కార్యక్రమంలో అడ్వొకేట్ శ్రీకాంత్, తెలంగాణ బీసీ ప్రజాసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జొర్రీగల శ్రీధర్, తెలుగు బీసీ ప్రజాసంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి పిల్లి దుర్గాప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకుడు కొంపల్లి లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాంనగర్: రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ తమిళిసైకు తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, బీసీ సంఘాల రాష్ట్ర కన్వీనర్ కుందారం గణేష్‌చారి సోమవారం రాజ్‌భవన్‌లో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గీత కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు.



● **గవర్నర్ తమిళిసైకి సన్మానం**

ముషీరాబాద్: భోలక్‌పూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అక్లక్‌హుస్సేన్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

బీసీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

బర్కత్‌పుర, జనవరి1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సచివాలయంలో సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినతిపత్రాన్ని సీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, ఉప కులాలవారీగా రిజర్వేషన్లను అమలు చేయాలని, సంచారకులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏ పథకం చేపట్టినా అది బీసీలకు మేలు చేసే విధంగా ఉండాలని కోరారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి హామీని ఇచ్చారని ఈ యేడాది ఆ హామీలను పూర్తి చేస్తే బీసీలకు మేలు చేయాలని తెలిపారు.


సీఎంకు వినతిపత్రం ఇస్తున్న కుమారస్వామి

తెలుగు సినిమాకు జేజేలు సీడీ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇట్క్లా సంస్థ నిర్వాహకులు డా.కే.ధర్మారావు రచించిన 91 వసంతాల తెలుగు సినిమాకు జేజేలు గేయరూపక సీడీని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఇటీవల తన నివాసంలో ఆవిష్కరించారు. తొలి సీడీని నిర్మాత రామసత్యానారాయణకు అందజేశారు. పీవీఎస్.ప్రసాదరావు, కమలప్రసాదరావు, డా.భాస్కర్‌రెడ్డి, డా.విజయకుమార్, ప్రసాద్ సూపరనేని పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వృద్ధుడి ఆత్మహత్య

దిల్‌సుఖ్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మానసికంగా కుంగుబాటుకు గురైన ఓ వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. సరూర్‌నగర్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరెనిటీ అపార్ట్‌మెంట్ బి బ్లాక్ ఫ్లాట్ నెం.514లో పారేపల్లి మురళీకృష్ణ (హెచ్‌డీఎఫ్‌సీ ఉద్యోగి) కుటుంబం మూడేళ్లుగా నివాసముంటుంది. ఆయన తండ్రి వెంకటేశ్వర్లు (74) కొద్దికాలంగా మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఇటీవల సోదరులు, వదినలు మరణించడంతో తాను ఒంటరినైపోయానని ఆందోళన చెందుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఇంట్లో వారికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. కొద్దిసేపటి తరువాత ఐదో అంతస్థు నుంచి కిందపడ్డాడు. తలకు గాయం కావడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. కుటుంబసభ్యులు స్థానికుల సహాయంతో 108కు సమాచారమిచ్చారు. వారొచ్చి వెంకటేశ్వర్లును పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. సరూర్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర్లు కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.


వెంకటేశ్వర్లు (ఫైల్)

ఐక్యతకు ఆదర్శం పద్మశాలి కాలనీ

1న 500 కుటుంబాలు సహపంక్తి భోజనాలు

ముషీరాబాద్ , జనవరి 1 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ పద్మశాలికాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జనవరి 1న కాలనీలోని 500 కుటుంబాలు ఒకేచోట భోజనం చేసి తమ ఐక్యతను చాటుకున్నారు. కాలనీవాసులు జనవరి 1న అందరూ కలిసిమెలిసి తమ కష్టసుఖాలు పాలు పంచుకునేందుకు సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ప్రతియేటా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బింగి నవీన్, సంగిశెట్టి జగదీష్, మాజీ కార్పొరేటర్ వాజీద్‌హుస్సేన్, బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి సీకే శంకర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. పద్మశాలి కాలనీవాసులు సామాజిక బాధ్యతతో పలుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కాలనీవాసులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం అతిథులను కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సుందర్‌పటాలే, ఆర్.అంజనేయులు, ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్, గోవిందరాజు, శ్రీనివాస్ పటాలే, సుజాత, తేజాగౌడ్ పాల్గొన్నారు.


సహపంక్తి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, సుందర్‌పటాలే, ఆర్.అంజనేయులు తదితరులు